# BOARD OF INTERMEDIATE EDUCATION (TS)

## JUNIOR INTER TELUGU

### MODEL PAPER

**Time: 3 hours** **Max. Marks: 100**

సూచన: ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయండి.

**I.** కింది పద్యాల్లో ఒకదాన్ని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి. **1 × 6 = 6**

**1.** బహుధన ధాన్య........ దుర్గముల్

**2.** తామర కెంపు ........ మెచ్చఁగన్

**II.** కింది ప్రశ్నల్లో ఒకదానికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి. **1 × 6 = 6**

**1.** కంచర్ల గోపన్న ప్రతిపాదించిన రామభక్తిని వివరించండి.

**2.** రామప్ప పాఠ్యభాగం సారాంశాన్ని రాయండి.

**III.** కింది ప్రశ్నల్లో ఒకదానికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి. **1 × 6 = 6**

**1.** జీవిత చరిత్ర రచనల ఆవశ్యకతను తెలపండి.

**2.** 'తెలంగాణ కవుల దర్శనం' పాఠ్యభాగం ఆధారంగా తెలంగాణ సాహిత్య దృక్పథాన్ని వివరించండి.

**IV.** కిందివాటిలో రెండింటికి 20 పంక్తుల్లో సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

**1.** 'సమాధి స్థలం' కథ, ఇతివృత్తాన్ని చర్చించండి.

**2.** 'పండుగ బట్టలు'లో కథానాయకుడి మనోగతాన్ని విశదీకరించండి.

**3.** నారాయణ పాత్రను రచయిత ఏవిధంగా చిత్రీకరించాడు?

**4.** 'బడి' కథలో సుశీల పాత్ర చిత్రణను వివరించండి.

**V.** కిందివాటిలో రెండింటికి సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

**1.** సంతృప్తి దాని సంస్కృతి

**2.** శిల్పిశాశ్వత మాతని సృష్టివోలె

**3.** కాలకింకర గదాహతి పాల్పడనీక మమ్మునే తరిదరిజేర్చికాచెదవో

**4.** నందుడేమిసేసె నందితాత్మ

**VI.** కిందివాటిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2 × 3 = 6**

**1.** విశ్వరూప సందర్శనంలో వైష్ణవభక్తి ఏ విధంగా వ్యక్తమైంది?

**2.** శ్రీరాముడు దాసులైన భక్తులను ఎలా కరుణించాడు?

**3.** రామప్ప దేవాలయంలోని వివిధ శిల్ప భంగిమలను తెలపండి.

**4.** చెరువు ఔదార్యాన్ని గురించి కవి వర్ణించిన తీరును వివరించండి.

**VII.** కిందివాటిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2 × 3 = 6**

**1.** జీవిత చరిత్రల్లో శైలి ఎందుకు ముఖ్యమైంది?

**2.** వ్యవసాయ రంగానికి సుమిత్రాదేవి చేసిన సేవలను వివరించండి.

**3.** ఆనంద్‌లో దేశభక్తిని ఉత్తేజపరిచిన గేయాలను తెలపండి.

**4.** ఒద్దిరాజు సోదరుల చేతి వృత్తి నైపుణ్యాన్ని వివరించండి.

**VIII. కిందివాటిలో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.** **2 × 3 = 6**

**1.** సురవరం ప్రతాపరెడ్డి గురించి తెలపండి.

**2.** కాకతీయ శిల్ప కళాసంపద గురించి వివరించండి.

**3.** లత్కోరుసాబ్ హాస్యాన్ని తెలపండి.

**4.** గడియారం రామకృష్ణ శర్మ ఆలంపూర్ క్షేత్రాన్ని ఏవిధంగా ప్రశంసించాడు?

**IX. కిందివాటిలో అయిదు ప్రశ్నలకు ఏక వాక్యంలో సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

**1.** రాజు విజయానికి ప్రధాన కారణం ఏమిటి?

**2.** పోతన బిరుదు ఏమిటి?

**3.** భాగవతం అంటే ఏమిటి?

**4.** కరుణాపయోనిధీ అంటే ఏమిటి?

**5.** దుర్మలత్రయాన్ని ఎలా తొలగించాలి?

**6.** అలల పోగుల అల్లిక దేంతో ఏర్పడింది?

**7.** కాకతీయుల జల విధానంలో ప్రధానమైంది ఏమిటి?

**8.** చెరువుల ఒంటి నిండా జరిగిన దురాక్రమణలేమిటి?

**X. కిందివాటిలో అయిదు ప్రశ్నలకు ఏక వాక్యంలో సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

**1.** సురవరం రాసిన రచనలు ఏవి?

**2.** జీవిత చరిత్రలో చెప్పాల్సిన అసలైన విషయాలు ఏమిటి?

**3.** సుమిత్రాదేవి ఎవరి పేరు మీద కాలనీ కట్టించారు?

**4.** సుమిత్రాదేవి ఏ పద్ధతిలో వివాహం చేసుకున్నారు?

**5.** ఆనంద్ ఏ కారణాల వల్ల ఖవ్వాలీ కచేరికి వెళ్లాడు?

**6.** ఖవ్వాలీ సంగీతం ప్రత్యేకత ఏమిటి?

**7.** మియాకి దర్గా ప్రత్యేకత ఏమిటి?

**8.** శిల్పి మీద పద్యాలు చెప్పిన కవి ఎవరు?

**XI. కిందివాటిలో ఒకదానికి సమాధానం రాయండి.** **1 × 5 = 5**

**1.** ప్రముఖ కంపెనీలో ఉద్యోగం కోసం లేఖ రాయండి.

**2.** మీ పరిసరాల్లో పరిశుభ్రత గురించి పత్రికలకు లేఖ రాయండి.

**XII. కిందివాటిలో నాలుగు పదాలను విడదీసి సంధిపేరు, సూత్రం రాయండి.** **4 × 3 = 12**

| | | | |
|---|---|---|---|
| 1. ప్రత్యుద్గతుండు | 2. పుత్రోత్పత్తి | 3. కాంతలెందు | 4. నోరుదెరచి |
| 5. పెంపుసేయ | 6. సౌరభోత్కరం | 7. కోలాటం | 8. అదేమి |

**XIII. కిందివాటిలో నాలుగు పదాలకు సమాసాలు రాసి, విగ్రహ వాక్యం తెలపండి.** **4 × 2 = 8**

| | | | |
|---|---|---|---|
| 1. నాగసర్పము | 2. శూన్యావరణాలు | 3. అలరుంబోడి | 4. చెందమ్మ |
| 5. మంజుల వాణి | 6. చిన్న కుమారుడు | 7. శుకయోగి | 8. చోరభయం |

www.eenadupratibha.net

**XIV.** కిందివాటిలో ఒకదానికి వ్యాసం రాయండి. **1 × 5 = 5**

**1.** నైతిక విలువలు

**2.** ప్రసార సాధనాలు

**3.** పండుగల ప్రాముఖ్యం

**XV.** కింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోకి అనువాదం చేయండి. **5 ×1 = 5**

**1.** Health is the basis of success.

**2.** I met my grand mother yesterday.

**3.** Work hard to raech the destiny.

**4.** All the glitter's are not gold.

**5.** Four monkey's sat on the coconut tree.

**XVI.** కింది వ్యాసాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 ×1 = 5**

కరీంనగర్ జిల్లా ధర్మపురి నరసింహస్వామి మీద 'భూషణ వికాస శ్రీధర్మపుర నివాస! దుష్ట సంహార! నరసింహ దురిత దూర!' అనే మకుటంతో సుప్రసిద్ధ శతకం రాసిన కవి శేషప్ప. ఈయన పరమ భాగవతుడు. 'కువలయశ్యామ! నీ కొలువు చేసిన నాకు జీతమెందుకు ముట్టజెప్పవైతి?' అని స్వామిని నిలదీసి అడగడంలో ఈ కవి భద్రాచల రామదాసుడిని తలపిస్తాడు. 'భగవంతుడితో సంభాషించడంలో మృదులత్వం, కాఠిన్యం, బెదిరింపు, కోపం లాంటివి చూపి నిజమైన భక్తిని, స్వతంత్రాభిప్రాయాలను చూపగలిగాడు' అని శతక కవులు శేషప్ప కవి గురించి అభిప్రాయపడ్డారు. గోలకొండ కవుల సంచికలో ఈయన సాతాని వైష్ణవుడని ఉంది. 'శేషప్ప కవి చెప్పిన పద్యముల్ చెవుల కానందమై చెలగుచుండు'నని తన గురించి తానే చెప్పుకున్నాడు. సీస పద్యాలతో తేటదనం సాధించిన ఈ కవి శతకం భక్తిభావ భరితమైంది.

**1.** శేషప్ప కవి ఏ దేవుడి మీద శకతం రాశాడు?

**2.** శేషప్ప శతకంలోని మకుటం ఏది?

**3.** శతక రచనలో శేషప్ప ఎవరిని తలపిస్తాడు?

**4.** శేషప్ప సాతాని వైష్ణవుడని ఏ గ్రంథం తెలియజేస్తుంది?

**5.** శేషప్ప తన పద్యాల గురించి ఏమని చెప్పుకున్నాడు?

**రచయిత: ఎం. మహేశ్వర నాయుడు**

www.eenadupratibha.net